నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,29 డిసెంబర్ 2024

ప్రభుత్వ లే-అవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ పి.ప్రశాంతి

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ లే అవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించడంకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కొవ్వూరు స్పెక్ లేఅవుట్ లో ప్రభుత్వం పంపిణి చేసిన ఇండ్ల స్థలాలలో గృహా నిర్మాణ పనులు చేపట్టడం, లే అవుట్ లో మౌలిక సదుపాయాలు పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం అందచేస్తున్న ఆర్థిక చేయూత నివ్వడం తో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు అదనపు ఋణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని అన్నారు. ఆమేరకు బ్యాంకర్ల తో మాట్లాడడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వ లే అవుట్ లో నీటి వసతి, రహదారులు, శానిటేషన్ నిర్వహణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, హౌసింగ్ ఇన్చార్జి పిడి, కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఎస్. భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.246 కోట్లతో రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధి

- మరో రూ.123 కోట్లతో ప్రతిపాదనలు
- డ్వాక్రా సంఘాలకు రూ.116 కోట్లు
- పార్టీలకు అతీతంగా సంక్షేమం అమలు
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : రామచంద్రపురం నియోజవర్గంలో రూ.246 కోట్లు హెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. శనివారం ఆయన రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు పూర్తయిన సందర్భంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని మీడియా సమావేశం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, కక్షసాధింపు లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలుఅందేలాచర్యలు తీసుకుంటు న్నామన్నారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో రోడ్ల మరమ్మత్తుల కోసం ఆర్‌అండ్‌బి,పంచాయతీరాజ్ ద్వారా రూ.15 కోట్లు హెచ్చించి పనులు చేస్తున్నట్టు తెలిపారు.

ఆర్డబ్ల్యూఎస్ ద్వారా రూ.9.72 కోట్లతో పనులు, డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు రూ.116 కోట్లు అందించామన్నారు. ఇటీవల వరదల వల్ల జరిగిన పశునష్టం, కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం, పశువుల షెడ్ల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయించా మన్నారు. గడచిన ఆరు నెలల్లో రూ.246 కోట్లతో రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి చేసామని వెల్లడించారు. నియోజవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద రూ.73.84 కోట్లు పంపిణీ చేసామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా రూ.6.89 కోట్లతో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 46మంది నిరుపేదలకు రూ.86లక్షల రూపాయలు ఆర్థికసహాయం అందించామని ప్రకటించా రు.గత వైసిపిపాలనలో రాష్ట్రాన్నిఅంధకారంలో నెట్టేసారని విమర్శిం చారు. పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపారన్నారు. తగదునమ్మా అంటూ ఇప్పుడు నిరసనలు వ్యక్తం చేయడం, కూటమి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నంలో భాగమన్నారు. సిఎం చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలోనే 1.5 లక్షల ఉపాధ్యాయ పోస్టులు నియామకం చేపట్టారన్నారు. ప్రస్తుతం మెగా డీఎస్సీ ద్వారా సుమారు16,450 ఉపాధ్యాయ పోస్టులు నియామకానికి కసరత్తు జరుగుతుందన్నారు. జగన్ హయాంలో ఒక్క ఉద్యోగమైన ఇచ్చారా అని ప్రశ్నించారు. వెంకటాయపాలెం కమ్యూనిటీ హాల్‌పై అనవసర రాద్ధాంతం ఎందుకని గత వైఎస్ఆర్సిపి అవినీతిపై చర్చించేందుకు డిబేట్‌కు సిద్ధం అని మంత్రి అన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోని వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ విషయంలో వైఎస్ఆర్సిపి నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.భవన నిర్మాణం పూర్తి కాకుండా అనధికారికంగా అద్దెకు ఇవ్వడంపై వచ్చిన ఫిర్యాదు మేరకు అన్ని ఆధారాలతో మండల జెఈ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా తనపై నిందలు వేయడం సారికాదు అన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ విచారణ అధికారిని నియమించారని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. వెంకటాయపాలెం సర్పంచ్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, అతని కుమారుడులు వాస్తవాన్ని వక్రీకరిస్తూ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత వైసిపి పాలనలో జరిగిన అవినీతిపై పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి సుభాష్ ప్రశ్నించారు. పైగా తమ పార్టీలోకి రానందుకే తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. వైసిపి నాయకులను పార్టీలోకి ఆహ్వానించే అవసరం తమకు లేదన్నారు. నవరత్నాల పేరుతో నియోజకవర్గంలో అవినీతి జరిగిందని అన్నారు. జగనన్న కాలనీ లేఅవుట్ల ల్యాండ్ ఫిల్లింగ్,ఈక్రాప్ఇన్సూరెన్స్‌లో,ద్రాక్షారామ దేవాల యంలో, రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో జరిగిన అవినీతిపై డిబేట్‌కు రావాలని మంత్రి సవాల్ విసిరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దూరమని, అదే సమయంలో అవినీతిని సహించబోమని మంత్రి సుభాష్ హెచ్చరించారు.

చెత్త పాలన చేసి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసాడు

- ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు

అమలాపురం, మేజర్ న్యూస్ : గత చెత్త పాలన నుండి రాష్ట్రాన్ని గాడిలో పెట్టెందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేస్తుంటే జగన్ రెడ్డి విషం జల్లుతున్నారని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ 2019-24 మధ్య చేసిన పాపాలు ఫలితమే నేడు పెంపుదల అని, ఆరు నెలల్లో విద్యుత్ చార్జీలపై అందోళన చేయడం విడ్డురంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. మిగులు విద్యుత్ చంద్రబాబు అందిస్తే నీవు 1,09,000 కోట్లు భారం ఉంచావు. 32000 కోట్లు చార్జీలు పెంచావు.. 49,500 కోట్లు అప్పులు చేసావు..నీకు ఆత్మ పరిశీలన ఉందా? నీ అసత్యాలు ఎవరూ నమ్మరు. స్వల్పకాలిక విద్యుత్ రెండు వేలకోట్లు అప్పు... చెత్త పాలన చేసావు అంటూ అనందరావు మండి పడ్డారు. రూ.9,618 కోట్లు విద్యుత్ సంస్థలకు నష్టం వాటిల్లింది. 1,29,300 కోట్లు నీ వల్ల నష్టం. దానిని సరిదిద్దితుంటే నీవు నక్క జిత్తుల వేషాలు వేస్తున్నావు జగన్ రెడ్డి అంటూ అనందరావు మండిపడ్డారు.

మట్టి దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే పార్క్ ధ్వంసం అంటూ మాట్లాడుతున్నారు

- కొమరాజులంక పార్కు మాటున మట్టిదోపిడి, జగమెరిగిన సత్యం

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామంలో పార్కు మాటున మట్టి దోపిడీ జరిగిన విషయం అందరికీ తెలిసిన విషయమేనని, ఎన్నికల అనంతరం ఏడు నెలల తర్వాత పార్కులో ఒకటి రెండు ఫలకాలను చూపించి కూటమి నాయకులు ధ్వంసం చేసినట్లు వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గరెడ్డి ఆరోపించడం ప్రచార ఆర్భాటం కోసమేనని క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిలువూరి సతీష్ రాజు ఆరోపించారు. శనివారం పార్టీ క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో వీరు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి విశ్వరూప్‌ను సైతం తప్పుదోవ పట్టించి, పార్కుని చూపించి ధ్వంసం అయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేశారని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు పేర్కొన్నారు. అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిరునామా అని, కొత్తపేట నియోజకవర్గంలో మూడు దశాబ్దాలుగా అభివృద్ధిని పరుగులు పెట్టించిన ఘనత సత్యానందరావుదేనని, జగ్గిరెడ్డి పాలనలో విధ్వంసం ఏంటో ప్రజలు చూశారని, అసంపూర్తి నిర్మాణాలను ప్రారంభించిన ఘనత జగ్గిరెడ్డిదేనని, తిమ్మిని బమ్మి చేయాలనే దురుద్దేశంతో లేని వాటిని ప్రచారం చేస్తూ జగ్గిరెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఆయన వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, వైసిపి కార్యకర్తలు కూడా గ్రహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సతీష్, సాధనాల శ్రీనివాస్, బులి కొండారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో బెల్ట్ బాజా

- విచ్చలవిడిగా మద్యం విక్రయాలు..?
- అధిక ధరలకు మద్యం విక్రయాలు.. వీధి వీధికో దుకాణం..
- పట్టించకోని అబ్కారీశాఖ..

అమలాపురం,మేజర్‌న్యూస్:కొత్తమద్యం పాలసీను తీసుకొచ్చి పారదర్శకంగా అమలుచేస్తున్నాం..లైసెన్స్‌డ్ దుకాణదారులు నిబంధన లు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.. బెల్డ్ షాపులు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు బెల్ట్ షాపులకు మద్యం విక్రయించే లిక్కర్ షాపులలకు రూ.5 లక్షలు జరిమానా విధిస్తాం. రెండోసారి నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దుచేస్తాం.. మద్యం బెల్డ్ షాపుల గురించి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్న మాటలివి.మద్యం విక్రయాలు విషయంలో క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరే లెవెల్లో ఉంది.. గ్రామాల్లో వీధి వీధికో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.. మద్యం దుకా ణాల నుంచి పెద్దమొత్తంలో మద్యం తెచ్చి లూజు విక్రయాలు యధే చ్ఛగా సాగిస్తున్నారు.. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో అనధికారి కంగా తెరిచిన మద్యం బెల్ట్ షాపులు పట్టపగలే యధేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నాయి..పైగా తాము పార్టీకోసం పనిచేశామని. మమ్మల్ని ఎవ డ్రా ఆపేదన్న రీతిలో అమ్మకాలు చేస్తున్నారు.అమలాపురం నియోజ కవ ర్గంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారింది. సిండికేట్లు విక్ర యాలు పెంచుకుని అక్రమ మార్గంలో జేబులు నింపుకునేందుకు బెల్టు షాపులను విపరీతంగా ప్రోత్సహిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. వీటిని పట్టించుకోకుండా ఉండేందుకు అబ్కారీ శాఖకు భారీగానే మామూళ్లు కేటాయింపులు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి..ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతుండగా కనీస కేసులు నమోదు కాకపోవడం ఇదే కారణమని పలువురు మండిపడుతున్నారు..

సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులకు ప్రోత్సాహం..

మద్యం దుకాణాలకు లాటరీల ద్వారా లైసెన్స్‌లు ఇచ్చింది ప్రభుత్వం.. ఈ ఏడాది అక్టోబర్ 13న నిర్వహించిన లాటరీ ద్వారా జిల్లాల వారీగా లాటరీలు నిర్వహించి గెలిచిన వారికి ల్కెసెన్స్‌లు ఇచ్చి నిర్వహణ బాధ్యతలు అప్పగించింది.. అయితే ఇప్పుడు చాలా దుకాణాలకు సంబందించి సిండికేట్లుగా ఏర్పడి లాటరీల్లో పాల్గన్నవారు ఇప్పుడు సిండికేట్‌గానే వ్యాపారం చేస్తున్నారు. ఈక్రమంలోనే మండలాల వారీగా సిండికేట్లు నిర్వహకులు బెల్టుషాపులను పరోక్షంగా ప్రోత్సహించి వ్యాపారం పెంచుకుంటున్నారు. ఈక్రమంలోనే గ్రామాల్లో అనధికార బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా పెరిగిన పరిస్థితి కనిపిస్తుంది.. **బెల్టుల నిర్వహణకు వేలంపాటలు సహితం...** అమలాపురం నియోజక వర్గంలో నక్కారామేశ్వరం గ్రామంలో అయితే గ్రామ పెద్దలు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహించుకునేందుకు వేలంపాట నిర్వహించిన పరిస్థితి కనిపిం చింది.. ఈ వేలంలో రూ.8లక్షలు విడతల వారీగా చెల్లించేం దుకు అంగీకారం కుదుర్చుకున్న ఓ వ్యక్తి ప్రస్తుతం బెల్టుషాపు నిర్వహిం చుకుంటున్నాడని తెలుస్తోంది.. ఇదే తరహాలో చాలా గ్రామాల్లో వేలం పాటలు సాగుతున్నట్లు సమాచారం. ముమ్మిడివరం నియోజకవర్గంలోని మత్స్యకార గ్రామాల్లో ఇదే తరహాలో వేలం పాటలు జరగ్గా వేలంపాట కూడా కూటమిలోనివారికే దక్కాలన్న నిబంధన అమలు చేశారని తెలుస్తోంది.. ఇక రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం, రామచంద్రపురం, మండపేట ఇలా అక్కడ ఇక్కడ అని కాక అన్నింటా ముఖ్యంగా తీరగ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణకోసం వేలం పాటలు జరుగుతు న్నాయన్న సమాచారం ఉంది.

బకాయిదారులపై చర్యలు చేపట్టండి

- రెవెన్యూ వసూలుపై నిర్లక్ష్యం వద్దు
- రెవెన్యూ విభాగ అధికారులు, సిబ్బందితో కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థకు వివిధ రూపాల్లో చెల్లించాల్సిన పన్ను బకాయిదారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగర అభివృద్ధికి దోహదపడే పన్నుల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దని సూచించారు. పన్నుల వసూళ్లపై శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఎంత మేరకు పన్నులు వసూలు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఆస్తి, నీటి పన్ను బకాయిలు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అద్దె దుకాణాల నుంచి రావాల్సిన బకా యిలపై దృష్టి సారించాలని, బకాయిదారులకు నోటీసులు ఇవ్వడమే కాదని, మొండిబకాయిదారులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి పన్నుకు సంబంధించి 11వేల రెసిడెన్షియల్ హౌసెస్, ఆరు వేల నాన్ రెసిడెన్షియల్ హౌసెస్‌కు సంబంధించిన ఇంటి పన్నుల వసూలుపై దృష్టిసారించాలన్నారు. నీటి పన్ను చెల్లించని వారి ఇంటి కుళాయిలు కట్ చేయాలని తెలిపారు. అలాగే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల్లో అద్దె చెల్లించని వారి షాపులను సీజ్ చేయాలని, అలాగే రికవరీకి సంబంధించి కేసులు ఫైల్ చేయాలని పేర్కొన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. ప్రతి వారం ఈ విషయంపై సమీక్షిస్తానని పురోగతి కనిపించాలని కమిషనర్ భావన తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, రెవెన్యూ అధికారి శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ విసివో'గా వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా ఛైర్మన్ రమాదేవి

ఉమ్మడి గోదావరి జిల్లాల, సూర్యబ్యూరో : జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్ లెవెల్ బెస్ట్ (ఉత్తమ విసివో) అవార్డు కన్స్యూమర్ & సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌చే కన్స్యూమర్ అఫైర్స్ అండ్ సివిల్ సప్లయిస్ కమిషనర్ వీరపాండ్యన్ సమక్షంలో వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా ఛైర్మన్ భమిడి గిరిజా రమాదేవి అందుకున్నారు.గత 35 సంవత్సరాలనుండి ఎన్నో ఉత్తమసేవలందించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 23 జిల్లాలలో 950 మండలాలలో 3500 పైగా సభలు సదస్సులు సెమినార్లు, వినియోగ సంఘాల స్థాపన, ప్రత్యేకంగా మహిళా సంఘాలు హైస్కూల్స్ కాలేజెస్‌లలో కన్స్యూమర్ క్లబ్బులు స్థాపన, రాష్ట్ర కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యురాలిగా, రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా రమాదేవి అనేక సేవలందించారు. అనేక జాతీయ సెమినార్లు వర్కుషాప్లకు హాజరయ్యారు. రమాదేవికి అవార్డు రావటం పట్ల జిల్లా కన్స్యూమర్ కమిషన్ అధ్యక్షులు (జడ్జ్) చెరుకూరి రఘుపతి వసంత కుమార్, కమిషన్ మెంబెర్స్ చెక్కా సుశీ, చాగంటి నాగేశ్వరావు, జిల్లా సివిల్ సప్లై అధికారిణి ప్రస్సన్నలక్ష్మీదేవి, కాకినాడ కన్స్యూమర్ కౌన్సిల్ కార్యదర్శి పటమట రఘురామరావు, జిల్లా వినియోగ సమాచార కేంద్ర కన్వీనర్ శివమూర్తి, పలువురు జిల్లా అధికారులు, ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు అభినందనలు తెలిపారు.

మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహణ

- మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం

కాకినాడ, మేజర్ న్యూస్ : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, మరియు అమ్మకాలకు సంబంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్ మార్కెట్‌ను కాకినాడ నగరంలో శనివారం ఉదయం ప్రారంభించారు. కాకినాడ నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవ కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను టీపీఆర్వో కె.శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓలు, సెల్లర్ పాయింట్ డీఆర్‌పీ అమృత కల్యాణి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ప్రదర్శించారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్‌ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

ఇటుక ట్రాక్టర్ ఢీకొని ఇరువురికి గాయాలు

- ఆటోలో ఆసుపత్రికి తరలింపు

అత్రేయపురం,మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లోల్ల లాకులు సమీపంలో శని వారం రాత్రి ఇటుకల ట్రాక్టర్ ఢీ కొట్టిన ప్రమాదంలో ఇరువురికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. ఇటు కలోడుతో వెళుతున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్నవారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వాహనం వెనక నుండి ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన ఇరువురిని స్థానికులు ఆటోలో వైద్య చికిత్స కోసం తరలించారు. అయితే కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి నిత్యంభక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే బొబ్బర్లంక రావులపాలెం ఆర్ అండ్ బి రహదారిపై రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆర్‌అండ్‌బి అధికారులు, ప్రజా ప్రతినిధులు రోడ్డు విస్తరణ చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి భక్తులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండారోడ్డు చెంతనఉన్న షాపులను, ఆక్రమణలను తొలగించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్'లో రాష్ట్రస్థాయి "ఫెన్సింగ్ క్రీడోత్సవం"

కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడజిల్లా ఉండూరులో గల లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కి నివాళులు అర్పిస్తూ డిసెంబరు 28వ తేదీన అనగా శనివారం సంతాపసభను ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా. నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా.సుగుణ తదితరులు పాల్గొన్నారు. డా.నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ మన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం రాష్ట్ర ప్రజలని, యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, మన్మోహన్ సింగ్ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ ఉన్నతికి ఎంతగానో దోహదపడ్డాయని,దేశభవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రధానిగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని, అత్యున్నత పదవులు చేపట్టినప్పటికీ నిరాడంబరంగానే వ్యవహరించారని, ప్రాతఃస్మరణీ యుడని కొనియాడారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. సుగుణ, పాఠశాల ప్రిన్సిపాల్ వందన బోహ్రా, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకి శాంతి చేకూరాలని మౌనం పాటించి, ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాలలో 10వ ఎపి స్టేట్ క్యాడెట్ (యు-17) రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో శ్రీకాకుళం, కృష్ణ,కడప, విజయనగరం, గుంటూరు, కర్నూలు, విశాఖపట్టణం, ప్రకాశం, అనంతపురం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు, చిత్తూరు మొదలైన 13 జిల్లాల నుండి 160 మంది బాలబాలికలు పాల్గొన్నారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. సుగుణ మాట్లాడుతూ ఫెన్సింగ్ అనేది ఒక యుద్ధ క్రీడ. ఈ క్రీడకు శారీరక మరియు మానసిక నైపుణ్యాలు రెండూ అవసరమని తెలియజేశారు. అదేవిధంగా ఫెన్సింగ్ క్రీడ ఆత్మరక్షణ క్రీడ అని, ప్రత్యర్థులను ఎలా ఎదుర్కోవాలి? ఎదుటి వ్యక్తులపై ఎలా దాడి చేయాలి? అనే విషయాలలో నైపుణ్యాలు ఈఆటద్వారా మెరుగు పరుచుకోవచ్చు. ఈ ఫెన్సింగ్ క్రీడ వలన ఎవరికీ ఎలాంటి గాయాలూ కావు, ఎటువంటి ప్రాణాపాయం ఉండదని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడలకు లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీలకు 13 జిల్లాల నుండి పాల్గొన్న బాలబాలికలకు శిక్షణనిచ్చిన కోచ్‌లు, మేనేజర్లు ఈ పోటీలలో పాల్గొన్నారు. వారు ఈ ఫెన్సింగ్ క్రీడకు సంబంధించిన నియమ నిబంధనలను పోటీదారులకు తెలియజేశారు.

లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపల్ వందన బోహ్రా మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడలో పాల్గొన్న పోటీదారులు తలకి మాస్క్, చెస్ట్ గార్డ్, చేతులకు చేతి తొడుగులు, కాళ్ళకు ప్రత్యేక బూట్లు ధరించి బరిలోకి దిగారని తెలియజేశారు.

షెడ్యూల్ కులాల సర్వే నివేదిక విడుదల

సామర్లకోట,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం షెడ్యూల్ కులాలసర్వే నివేదికను అన్ని గ్రామ పంచాయతీల్లో విడుదల చేసినట్లు సామర్లకోట తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి శనివారం తెలిపారు. సోషల్ వెల్ఫేర్ నివేదిక ఆధారంగా విడుదల చేసిన షెడ్యూల్ కులాల సర్వే జాబితాపై అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 31లోగా దరఖాస్తు చేయాలన్నారు. జనవరి 1న షెడ్యూల్ కులాల తుది జాబితా సిద్ధమవుతుందని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

కాశీ నాగేశ్వరావు, సబ్బితి డేవిడ్ కుటుంబసభ్యులను పరామర్శించిన చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం,మేజర్న్యూస్ : మండల పరిధిలోని వెదిరేశ్వరం, గోపాలపురం గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు కాశీ నాగేశ్వరావు, సబ్బితి డేవిడ్ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబసభ్యులను శనివారం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు కలిసి పరామర్శించి, నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భముగా వారు చేసిన సేవలను కొనియాడారు. వీరి వెంట గోపాలపురం గ్రామ సర్పంచ్ సబ్బితి మోహన్‌రావు, పార్టీ అధ్యక్షుడు నాగ మహేష్ రెడ్డి, వైస్ ఎంపిపి డి.వి.ఎస్.వర్మ, జవ్వాది రవిబాబు, బొక్క వెంకట లక్ష్మి తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం చోడవరం పంచాయితీ మద్దెలగూడెం గ్రామంలో సొందె చిలకమ్మ అనారోగ్య కారణంగా మరణించారు. వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని సవలం ముత్తులు శ్రీధర వీరాస్వామి, కణితి మధు, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్‌ఖాన్‌కి ఈ విషయాన్ని తెలియజేయంగనే మరణించిన కుటుంబానికి 5000 రూపాయలు మృతురాలు కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోంది చలపతి, ఊయిక రాంప్రసాద్, చిట్లూరి రత్నాకర్, గ్రామస్తులు, జెకెసిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందించాలి

– కొన్ని రాంప్‌లలో తవ్వకాలు చేపట్టకపోవడం వెనుక మతలబు ఏంటి

రావులపాలెం,మేజర్న్యూస్ : ఉచిత ఇసుక సరఫరా ప్రక్రియ డిమాండ్‌కు అనుగుణంగా, నిర్మాణ రంగానికి ఊతమిచ్చే విధంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిన దిశగా అడుగులు పడుతున్న దాఖలాలు నియోజకవర్గంలో ఇంకా లేవు. సెమీ మెకనైజ్డ్ ఇసుకరీచుల టెండర్ కండిషన్స్ అంశం, కొత్తగా గుర్తించిన ఇసుకరీచుల అనుమతులు జారి గురించి, పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలు నిర్వహణపై కూడా గతంలో చర్చించారు. అదే సందర్భంలో మండల ప్రాంతీయ స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలు బలోపేతం, ఇసుక లభ్యత, సరఫరా అంశాల పురోగతిపై సమీక్షించారు. కానీ ఇవి ఏ విధముగా పనిచేస్తున్నాయో విదితమే. నియోజకవర్గంలో ప్రస్తుతం ఎనిమిది రీచ్‌లలో మనుషుల ద్వా రా ఇసుక త్రవ్వకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వీటిలో పులిదిండి, ఆత్రేయపురం ఊబలంక, వద్దివద్రు-2,పొడగట్లవల్లి,అంకంపాలెం-2,నార్కెట్‌మిల్లి, కపిలేశ్వరపురం ఓపెన్ రీచులలో ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయ న్నారు. టెండర్ల ద్వారా ఇసుక త్రవ్వకాల కొరకు నియమించిన ఏజెన్సీలు వర్క్ ఆర్డర్ ఇచ్చిన మూడు రోజులలో తప్పనిసరిగా తవ్వకాలు ప్రారంభించేలా చర్యలు చేప ట్టాలని ఆదేశించిన ఇంకా కొన్ని చోట్ల తవ్వకాలు చేపట్టలేదు. స్టాక్ యార్డ్‌లకు ఇసుకను తరలించి అందుబాటులో ఉంచుతూ యధావిధిగా విక్రయాలు కొనసాగించాలి. చాల చోట్ల ట్రాక్టర్‌లకు ఇసుక వేయకుండా ఉండడం కొసమెరుపు. ఇసుక వంటి సహజవనరుల వెలికితీత వినియోగంలో గనులు భూగర్భశాఖ పాత్ర కీలకం. కానీ ఆ శాఖ అసలు ఏమి చేస్తుంది అనేది ప్రశ్నర్థకంగా మారింది. భవననిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా ఉచిత ఇసుక పాలసీనీ పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టం చేస్తున్నా, అనుమతించిన ఇసుక రీచుల నుండి త్రవ్వకాలు పూర్తి

స్థాయిలో నిర్వహిస్తూ సరఫరాకై చర్యలు గైకొనేలా చర్యలు లేవు.. ఉచిత ఇసుకను తీసుకువెళ్లి ఎవరైనా విక్రయించడం, నిల్వ చేస్తున్నట్లు గుర్తించిన యెడల చట్టపరమైన చర్యలను తీసుకోవాలని రూల్ ఉన్న ఇప్పటికి కొన్ని చోట్ల ట్రాక్టర్‌లతో స్టాక్ పెట్టి లారీలకు లోడ్ చేసే పరిస్థితి నెలకొంది. గ్రామ పరిధిలో వ్యక్తిగత అవసరాలకు నిర్మాణ పనుల కోసం వినియోగదారులు ఇసుకను ఎడ్ల బండి లేదా ట్రాక్టర్ ద్వారా మనుషుల ద్వారా తవ్వకాలు నిర్వహించి తరలించుకోవాలన్న ప్రభుత్వ చర్యలకు తూట్లు పొడుస్తూ గోపాలపురం, జొన్నాడ రాంప్‌లలో 600లు వసులు చేస్తున్నట్లు ఆరోపణలు నెలకొన్నాయి. జిల్లాలో అక్రమ ఇసుక త్రవ్వకాలు రవాణా నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లయితే కేసులు బనాయించి చర్యలు చేపట్టాలన్న నిబంధనలకు నీళ్లొదిలి సుదూ రప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు అక్రమార్కులు. ప్రతి ఏజెన్సీ రోజువారీగా కనీసం 500 మెట్రిక్ టన్నుల ఇసుక త్రవ్వకాలు నిర్వహించాలని, అంతకన్నా తక్కువ స్థాయిలో తవ్వకాలు నిర్వహిస్తే ఏజెన్సీని రద్దు చేయడం జరుగుతుందని చెప్పినప్పటికి ఆ మేరకు తవ్వకాలు చేపట్టకపోవడం ఏమిటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు..నూతనంగా వశిష్ట గౌతమి నదులలో ఏడు రీచ్‌లను గుర్తించడం జరిగింది. అవి పేరవరం, వెలిచేరు, రాజవరం, గోపాలపురం 1, 2, మెర్లపాలెం, తాడిపూడి రీచులు ఉన్నాయి. ఇవి వచ్చి వారం పైబడి కావస్తున్నా తవ్వకాలు ఎందుకు చేపట్టలేకపోయారు ? పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలకు సంబంధించి సంబంధిత పట్టాదారుని ద్వారా దరఖాస్తులు స్వీకరించి సర్వే, తదితర అనుమతుల కొరకు చర్యలు చేపట్టాలని సూచించినా ఆ దిశగా అడుగులు పడకపోవడం ప్రశ్నగానే ఉంది.. నూతనంగా ప్రతిపాదించిన రీచులకు నదీ సంరక్షణ అధికారి అనుమతి, జీపీఎస్ సర్వే, మైనింగ్ ప్లాను, పర్యావరణ అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించిన ఇప్పటివరకు ఎంత పురోగతి వచ్చిందో తెలియజేయక పోవడం కూడా ప్రస్నార్థకమే.. నూతనంగా ప్రతిపాదించిన రీచులలో బల్క్ వినియోగదారుల కొరకు అన్ని విధాల ఆమోదయోగ్యమైన సెమీ మెకానైజెడ్ రీచ్ ను ఎంపిక చేసినట్లు, కానీ అ రాంప్ ఏది అనేది కూడా మిస్టరీ. లారీలు, ట్రాక్టర్ల యాజమాన్యాలతో రవాణా అధికారులు సమావేశం నిర్వహించి నిర్దేశిత ధరలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావును గతంలో ఆదేశించినా ఆ ఆదేశాలు అమలయిన దాఖలాలు లేవు. రోడ్లపై ట్రాక్టర్‌లు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్నా రవాణా అధికారులు ఎందుకు చర్యలు చేప్పట్టడం లేదు అనేది కూడా ప్రశ్నర్థకమే. గోదావరినదిలో వంతెనలు, ఇతర నిర్మాణాలు, కట్టడాలు ఉన్నచోట్ల వాటికి 500 మీటర్ల పరిధిలో ఎటువంటి త్రవ్వకాలు నిర్వహించరాదని నిబంధనలు స్పష్టం చేస్తున్నా అది కూడా తూతూ మంత్రంగానే చూస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ అన్ని రాంప్‌లలో తవ్వకాలు చేపట్టి ప్రజలు అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందించి ప్రభుత్వం ఆశించిన విధంగా పారదర్శకంగా ఇసుకను అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన సాంకేతిక శిక్షణ తరగతులు

అల్లవరం,మేజర్న్యూస్ : స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా ఏపీ ఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న సాంకేతిక శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ శిక్షణా తరగతులలో కంప్యూటర్ సైన్స్, సివిల్, ఏఐడీఎస్ విభాగాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థినీ విద్యార్థులు శిక్షణ పొందినట్లు మరియు ఇతర విభాగాలకు చెందిన సుమారు 600 మంది శిక్షణ పొందుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గేమ్ డిజైన్ యూజింగ్ యూనిటీ 3డీ, స్టాట్ ప్రో అంశాలలో సాంకేతిక శిక్షణ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ప్రవీణ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.వై.ఆర్.వి.ప్రసాద్, ఐఐఐసీ అధికారి డాక్టర్ కే.రాజశేఖర్, విభాగాధిపతులు డాక్టర్ బి.ఎస్.ఎన్.మూర్తి, డాక్టర్ మీరా షరీఫ్, డాక్టర్ ఎన్.శివకుమార్‌లు పై కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల సెక్రెటరీ బోనం కనకయ్య, ఛైర్మన్ బోనం కృష్ణ సతీష్ శిక్షణ పొందిన విద్యార్థినీ విద్యార్థులను, నిర్వాహకులను అభినందించారు.

వాడపల్లి వెంకన్న భక్తులకు మెరుగైన వసతులు

– దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లికి విచ్చేసే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ చెప్పారు. ఆయన శనివారం వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సామాన్య భక్తులు దర్శించుకోవాలంటే నానా యాతన పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి భక్తుడు స్వామి దర్శనం చేసుకుని తృప్తిగా వెళ్లాలన్నదే మా ధ్యేయమన్నారు. వృద్ధులకు చిన్నపిల్లలకు పాలు బిస్కెట్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వచ్చేవారం నుండి స్వామివారి దర్శనం త్వరితగతిని అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందు కోసం ఆలయంలో జరుగుతున్న అంతరాలయ దర్శనం రద్దుచేసి లఘు దర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తొలుతగా ఆయనకు దేవస్థానం ఈవో నల్లం చక్రధర్ రావు, అర్చకులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.వి.సత్యనారాయణ రెడ్డి, సయ్యపురాజు రామకృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించిన డిఎస్పి దేవకుమార్

కొవ్వూరు, మేజర్ న్యూస్ : నేరాలను అదుపు చేయడంలో సర్కిల్ పరిధిలో సిబ్బంది ఒకరితో ఒకరు మమేకమై కలిసి పని చేయాలని కొవ్వూరు డి.ఎస్‌పి జి. దేవకుమార్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ ను డిఎస్పి దేవకుమార్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామ మహిళ సంరక్షక కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ తగిన సమాచారాన్ని అందించాలన్నారు. కొత్త సంవత్సరపు వేడుకలలో యువత అప్రమత్తంగా ఉండాలని, మోటార్ సైకిల్ పై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వారిపై చర్యలు చేపడతామన్నారు. పండుగ సమయాలలో ప్రజలు తమ ఇళ్లలో వదిలి దూరప్రాంతాలకు వెళ్లే సమయంలో పోలీసువారికి సమాచారం తెలిపినట్లయితే తమ నిమిషాల వద్ద గస్తీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ.విశ్వం పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అంటువ్యాధి నిర్మూలన, అవగాహనే లక్ష్యం

– డా॥సలాది సూర్యకిరణ్‌చే అవగాహన సదస్సు

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంటువ్యాధి సంసిద్ధత అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా డా॥సలాది సూర్యకిరణ్‌చే అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి.కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ అంటువ్యాధులు అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతాయి, ప్రాంతీయ సంఘాలు లేదా ప్రపంచ జనాభా ఆరోగ్యం మరియు జీవిత భద్రతకు ముప్పు కలిగిస్తాయి అని అన్నారు. గతకాల సమయంలో జనంలో కలిగిన అవగాహన మరియు పాటించిన జాగ్రత్తల వల్లనే 'కరోనా' మహమ్మరిని దాదాపుగా అదుపులో వుంచగలిగామని ఆయన చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తమ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులను సంసిద్ధులను చేయటానికి 'అంతర్జాతీయ అంటువ్యాధి సంసిద్ధత' కార్యక్రమంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా॥ సలాది సూర్యకిరణ్, సూర్యచంద్ర హోమియో క్లినిక్స్ అధినేత రావటం విద్యార్థినులకు ఎంతగానో తోడ్పడుతుందని, ఈ కార్యక్రమన్ని నిర్వహించిన కళాశాల ఎన్.ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ పి.సురేఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి డా॥ సూర్యకిరణ్ సలాది మాట్లాడుతూ అంతర్జాతీయ అంటువ్యాధి సంసిద్ధత దినోత్సవం అనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా 2020 డిసెంబర్ 7వ తేదీన ఆమోదం పొంది, ప్రతి సంవత్సరం డిసెంబర్ 27వ తేదీన నిర్వహించబడుతుందని తెలిపారు. గల కరోనా సమయంలో అవగాహన లేకపోవడం వలన తీవ్ర ఆస్తి మరియు ప్రాణ నష్టం జరిగిందని, అందువలనే ఇటువంటి రోజును పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం ప్రశంసనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్ ఎస్ ఎస్ కార్యనిర్వహణాధికారి పి.సురేఖ దేవి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆర్ అండ్ బి రహదారికి మోక్షం..

ఏలేశ్వరం,మేజర్న్యూస్ : రమణయ్యపేట, జే అన్నవరం రహదారిని ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లాతో కలిసి శనివారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నూతన ఏడాదిలో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. ముఖ్యంగా రమణయ్యపేట, జే అన్నవరం రహదారి ధ్వంసం కావడంతో ఏజెన్సీ ముఖద్వారం ఏలేశ్వరం రావడానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రహదారి పునర్నిర్మాణ పనులు వేగవంతం చేసి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు ఈ స్థాయిలో ధ్వంసం అయ్యాయని సత్యప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు మూడు నారాయణస్వామి, నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, బోదిరెడ్డి గోపి ఎస్వి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న మంత్రి సుభాష్

– శలపాక బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : సాధారణంగా రాజకీయ నాయకులు ఎన్నో హామీలు ఇస్తుంటారు.. పని ఒత్తిడిలో పడి మర్చిపోతుంటారు.. ఇది సాధారణంగా జరిగేదే.. కానీ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాటిస్తే తప్పకుండా నూరు శాతం అమలు చేస్తారని మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే గత దీపావళి పండుగ రోజున కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆ కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం వేరు వేరుగా ఆ కుటుంబాలను పరామర్శించి అప్పటికప్పుడు మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఆ తర్వాత మంత్రి సుభాష్ బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆ సమయంలో భర్తను కోల్పోయి ఎనిమిది నెలల చిన్నారితో ఉన్న బత్తుల శ్రీవల్లి ను చూసి మంత్రి చలించిపోయారు. భర్తను కోల్పోయి ఉపాధి కరువైన అభాగ్య మహిళను, ఆ చిన్నారిని ఆదుకుంటానని మాట ఇచ్చారు మంత్రి సుభాష్. ఆ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చిన్నారి పవన్ కుమార్ భవిష్యత్తు కోసం రూ.50 వేల రూపాయలు చెక్ ను శనివారం శలపాక గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు, మాజీ సర్పంచ్ పోతురాజు భీమారావులకు అందజేశారు. సాటి మనిషిగా, మానవత్వంతో రూ.50 వేల చెక్కును మంత్రి సుభాష్ తన వ్యక్తిగత నిధుల నుంచి ఇచ్చి మరోసారి మానవత్వం చాటుకున్నారని పలువురు ప్రశంసించారు. మంత్రి సుభాష్ దాతృత్వం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, ఇప్పటికే రామచంద్రపురం నియోజవర్గంలో అనేకమంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు తన వ్యక్తిగత నిధులను వెచ్చించి ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. మంత్రి సుభాష్ రాజకీయాల్లో రాకముందే గత 20 ఏళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకున్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (ఎస్ఎఎఫ్) ద్వారా నిరుపేదలను ఆదుకునేందుకు ఇటీవల మంత్రి సుభాష్ 1కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే.

పైవేట్ ఆసుపత్రులలో నియమావళిని ఉల్లంఘించే వారిపై చర్యలు

ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ మరియు నియంత్రణ) చట్టం, 2002 మరియు 2007 నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో పారదర్శకతను మరియు నియంత్రణ కొరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిప్రత్యేక కార్యాచరణ రూపొందించారు..ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశఖధికారి డాక్టర్. కె. వేంకటేశ్వర రావు, మాట్లాడుతూ ఆసుపత్రులు 2007 నిబంధనల ప్రకారం అనివార్యంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని ఇది లేకుండా సేవలను అందించడం చట్ట విరుద్ధం అని రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకుండా సేవలను అందించరాదని, ఆసుపత్రులు రోగుల నుంచి అధిక రుసుములు వసూలు చేయడం మరియు ఆసుపత్రి నిబందనలనుఉల్లంఘించేవారిపై చర్యల నిమిత్తం జిల్లాలో మూడు ప్రత్యేకమైన తనికి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రోగుల సేవలకు సంబంధించిన ప్రతి అంశంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని, ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత ఆసుపత్రులపై ఆసుపత్రి రిజిస్ట్రేషన్ రద్దు, పెద్ద మొత్తంలో జరిమానా విధింపు, సంబంధిత వారిపై ఫిర్యాదులు నమోదుచేయడం, వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి సేవలు పొందుతున్న ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, ఏదైనా అన్యాయం జరిగితే సంబంధిత అధికారులను లేదా హెల్త్ డిపార్ట్మెంట్‌ను సంప్రదించాలి అని తెలియజేశారు.ప్రతి ఆసుపత్రిని సమీక్షించి అవసరమైన చోట చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.ఆసుపత్రుల సేవలను మరింత మెరుగుపరచి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని ఆదేవిదంగా ప్రతి ఆసుపత్రి రోగుల ఆరోగ్యాన్ని కాపాడటంలో పరిశుభ్రత అత్యంత కీలకంమనీ ప్రతి ఆసుపత్రిలో శుభ్రత పాటించే విధంగా ప్రత్యేక సిబ్బందిని నియమించాలని,బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ ప్రకారం నిర్వహించాలని తెలియజేశారు.రోగులకు, వారి కుటుంబ సభ్యులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి అన్ని విభాగాల్లో అర్హత కలిగిన వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లకు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు వుండాలని డాక్టర్లకు అవసరమైన నైపుణ్యాల సర్టిఫికేషన్ తప్పనిసరి అని తెలియజేశారు. ఆసుపత్రి భవనం విధిగా ఫైర్ సేఫ్టీ, రోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం అవసరమైన పార్కింగ్ స్థలం అందుబాటులో ఉండాలని భౌతికఅవసరాలను తీర్చే విధంగా మానవ వనరుల అభివృద్ధి శాఖ మార్గదర్శకాల ప్రకారంఉండాలని,అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలియచేసారు. అన్నిరకాల పరీక్షలను నిర్వహించగల సామర్థ్యం కలిగిన ల్యాబొరేటరీ తప్పనిసరిఅని,బయోకెమికల్ పరీక్షలు నాణ్యమైన ప్రమాణాలతో జరగాలని. లాబ్ టెక్నీషియన్లు గుర్తింపు పొందిన అర్హతలు కలిగి ఉండాలని, ఆసుపత్రికి అనుబంధంగా నడిచే ఫార్మసీ సేవలు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ ప్రకారం నిర్వహించాలని రోగులకు మందుల ధరలపై పారదర్శకత పాటించాలని ఆసుపత్రి సేవల ధరలను స్పష్టంగా బోర్డులపై ప్రదర్శించాలని రోగుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి ఎంపీపీ గొల్లపల్లి..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు. శనివారం ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్వహించే రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ అధికారి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామాలలో నెలకొన్న రెవిన్యూ కి సంబంధించిన సమస్యలను సత్వర పరిష్కారం కోసం సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తాసిల్దార్ వెంకటేశ్వరరావు రెవిన్యూ అధికారులు పొన్నాలు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ ట్రైనర్ బి మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణా తరగతులు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఒకేషనల్ ఆటో మోటివ్ ట్రేడ్ విభాగంలో ఒకేషనల్ ట్రైనర్ బి మహేష్ ఆధ్వర్యంలో ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్ లో గల హీరో హోండా షో రూంలో ఇండస్ట్రియల్ విజిట్ ను 9 వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యయులు వెన్న శ్రీనివాసరావు, ఎం చిన్నబాబు, ఎం లోవ ప్రసాద్, దలె వెంకట రమణ , డి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ భద్రతపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

– కాపు నాయకులు త్సవటపల్లి

అమలాపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని రాష్ట్ర కాపు నాయకులు త్సవటపల్లి నాగభూషణం అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భాధ్యత వహించాలని రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకుడు నాగభూషణం హెచ్చరించారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాపుల ఆరాధ్య దైవమైన పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రాణాలకు తెగించి ఏజెన్సీ లో పర్యటించి రోడ్లు వేయించారని, ఆయన సేవల్ని ప్రజలు హర్షిస్తుంటే ఆయనకు కల్పించ

మున్సిపల్ కౌన్సిల్ సాధన సమావేశంలో 42 అంశాలతో కూడిన అజెండా

కొవ్వూరు, మేజర్ న్యూస్ : మున్సిపల్ కౌన్సిల్ సాధన సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ 42 అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టారు. అజెండాలోని ప్రతి అంశాన్ని కౌన్సిల్ సభ్యులు పరిశీలించి అభిప్రాయాలు తెలియజేయడంతో చైర్పర్సన్ భావన రత్నకుమారి ఆమోదం తెలిపారు 42 అంశాలను కౌన్సిల్ సభ్యులు పరిశీలించగా 18వ అంశాన్ని వాయిదా వేసినట్లుగా చైర్పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలోని సమస్యలపై కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ టి.రాజేశ్వరరావు కోరారు. శనివారం కట్టుంగ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 18 అర్జీలు నమోదు అయ్యాయి. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యుపిఆర్‌డి చంద్రశేఖర్, ఈవో డి.నరేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

రాత్రి సమయాల్లో విధులకు గైర్హాజరవుతున్న అంబులెన్స్ డ్రైవర్

- రెస్టు రూముకు తాళాలు వేస్తున్న వైనం

- పట్టించుకోని ఆసుపత్రి పర్యవేక్షణ సిబ్బంది

కాకినాడ, మేజర్న్యూస్ : ప్రతీరోజూ రాత్రి సమయాల్లో అంబులెన్స్ డ్రైవర్ విధులకు గైర్హాజరవుతూ ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నా, సంబంధిత అధికారులు, ఆసుపత్రి పర్యవేక్షణ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, పట్టించుకోకపోతుండటంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రెహమాన్ అనే వ్యక్తి అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధులు నిర్వహించడంలో తీవ్ర నిర్లక్ష్య ధోరణి కారణంగా గతంలోనూ ఇతనిపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతుండటంతో అతని వ్యవహారశైలి ఆడింది ఆట పాడింది పాటగా మారిందని పలువురు మండ పడుతున్నారు. రాత్రి సమయాల్లో అంబులెన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వర్తించాల్సిన రెహమాన్, ప్రతీరోజూ విధులకు డుమ్మా కొడుతున్నాడని, అంబులెన్స్ డ్రైవర్ల కొరకు ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యాల యానికి తాళాలు వేసి ఇంటికి వెళ్ళిపో తున్నాడని పలువురు ఆరోపి స్తున్నారు. అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండుట కోసం అంబులెన్స్ డ్రైవర్‌కు ఆసుపత్రి ఆవరణలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని, ఇలా కార్యాలయానికి తాళాలు వేస్తుంటే, పర్యవేక్షించాల్సిన సిబ్బంది ఎందుకు పట్టించుకోవడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. అత్యవసర పరిస్థితి తలెత్తితే ఇంటికి కాల్ చేసి, అతను లిఫ్ట్ చేసి, ఇంటినుండి అతను ఆసుపత్రికి వచ్చి, ప్రమాద స్థలానికి వెళ్ళేసరికి చాలా సమయం ఖర్చు అవుతుందని, ఇలా ఆలస్యం అయితే కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురైనవారి ప్రాణాలు సైతం పోయే ప్రమాదం ఉందని, అయినా, అటు డ్రైవర్ కానీ,ఇటు పర్యవేక్షిస్తున్న సిబ్బంది కానీ, అధికారులు కానీ తీవ్ర నిర్లక్ష్యవ్యవహారశైలి కనబరుస్తుండటం శోచనీయంగా పలువురు పేర్కొంటున్నారు.

శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000లు విరాళం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి కాకినాడ వాస్తవ్యులు పాలూరి వీర వెంకట నమశివాయ కుమారుడు ఆర్యుష్ సెప్టెంబర్ 29వ తేదీన పుట్టినరోజు సందర్భంగా అన్నదానం జరిపించాలని దాత రూ.1,00,000లు విరాళంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావుకు అందజేశారు. దాతలను కార్య నిర్వహణ అధికారి అభినందించారు.

ఉప్పలపాటి సత్తిరాజుకు మాతృవియోగం

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఫస్ట్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి సత్తిరాజు తల్లి ఉప్పలపాటి రామలక్ష్మి(93) డిసెంబర్ 26 గురువారం రాత్రి మృతి చెందారు. ఆమెకు మన వులు 11 మంది, మునిమనవలు 18 మంది ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే నిడదవోలు టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు తోపా టు మండలానికి చెందిన పలు గ్రామాలకు చెందిన నాయకులు సత్తిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

హామీ మేర గీత కులాలకు 10 శాతం మద్యం దుకాణాలను కేటాయించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం గీత కులాలకు, గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని శెట్టిబలిజ జనజాగృతి సేవా సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు, మద్యం దుకాణాలు కేటాయించి మూడు నెలలైనా ఇంతవరకు గీత కులాలకు చెందిన 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపులపై పాలసీ రూపొందించ పోవడం పట్ల ఆ సంఘ నేతలు అసహనం వ్యక్తం చేశారు. శనివారం కాకినాడలోని రామారావు పేటలో ఉన్న కేంద్ర శెట్టిబలిజ కమ్యూనిటీ హాలులో శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా మద్యం దుకాణాలను గీత కులాల వారికి 10 శాతం కేటాయించాలని కోరుతూ ఒక కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కర్రి గోపాలకృష్ణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీగా 10 శాతం మద్యం దుకాణాలను గీత కులాలకు కేటాయిస్తామంటూ వాగ్దానం చేసిందన్నారు. ప్రభుత్వం దీనిపై ఎంతవరకు ఎటువంటి పాలసీను ప్రకటించక పోవడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సీఎం, ఆ శాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. వచ్చే సంక్రాంతిలోపు 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి తమకు న్యాయం చేయాలని రాయుడు, కర్రిలు కోరారు. 10 శాతం దుకాణాల కేటాయించి గీత కులాలు గీత కార్మికుల మన్ననలను కూటమి ప్రభుత్వం పొందాలని నాగేశ్వరరావు, గోపాలకృష్ణలు సూచించారు. ఈ సమావేశంలో శెట్టిబలిజ జనజాగృతి సేవా సంఘం నాయకులు రాయుడు సుధాకర్, దొడ్డి వీరేంద్ర, రాయుడు దుర్గ, కాలా సత్తిబాబు, రాయుడు సత్యనారాయణ, శాంతి, కొండా వినాయక్, చింతాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తి మృతి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన గణేష్ (36) వరి ఊడుపు పనుల నిమిత్తం సుమారు వారం రోజుల క్రితం, 14 మంది కలసి మండలంలోని లొల్ల గ్రామానికి వచ్చినాడు. గణేష్ కి పక్షవాతం సమస్య ఉంది. శుక్రవారం కట్టుంగ గ్రామ కాలువ గట్టు పొదలలో పిట్స్ వచ్చి పడిపోగా అతనిని కొత్తపేట హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్ళగా శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. చిన్నాన్న సత్రిన్ మాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు సత్కారం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబుకు శుభాకాంక్షలు వెల్లువ కొనసాగుతూనే ఉంది శనివారం స్థానిక మెయిన్ రోడ్ లోగల న్యూ బాలాజీ జ్యువెలర్స్ షాపు వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు) ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సోషల్ మీడియా చైర్మెన్, ర్యాలీ ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు మానేపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కొండబాబు ను ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ పదవి ఇస్తే ఆ పదవికి వన్నెతెచ్చే నాయకుడు కొండబాబు అని ఆయన పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ ఉంటారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం జాయింట్ సెక్రెటరీ మానేపల్లి వీర్రాజు గుప్తా, మానేపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హౌసింగ్ లే అవుట్ మౌలిక సదుపాయాలు కల్పించాలి - కలెక్టరు ప్రశాంతి

కొవ్వూరు,మేజర్న్యూస్ : ప్రభుత్వ లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించడంకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం సాయంత్రం కొవ్వూరు స్పెక్ లేఅవుట్‌లో ప్రభుత్వం పంపిణి చేసిన ఇండ్ల స్థలాలలో గృహ నిర్మాణ పనులు చేపట్టడం, లే అవుట్‌లో మౌలిక సదుపాయాలుపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం అందచేస్తున్న ఆర్థికచేయూత నివ్వడంతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు అదనపు ఋణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని అన్నారు. ఆమేరకు బ్యాంకర్లతో మాటాడడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వ లే అవుట్‌లో నీటి వసతి, రహదారులు, శానిటేషన్ నిర్వహణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, హౌసింగ్ ఇన్చార్జి పిడి, కేఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఎస్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించని దుకాణదారులపై చర్యలు

- సీజ్ చేస్తున్న రెవెన్యూ విభాగ అధికారులు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పన్నులు చెల్లించకుండా మొండి బకాయిదారులుగా ఉన్న వారిపై నగరపాలక అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఆస్తి, ఇంటి పన్ను బకాయిదారులకు నోటీసులు కూడా అందజేశారు. వాటికి కూడా స్పందించనివారిపై చర్యలు చేపడుతున్నారు. ఇంటి కుళాయి కనెక్షన్ల తొలగింపుతోపాటు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపులకు అద్దెచెల్లించని వాటిని సీజ్ చేస్తున్నారు. ఇప్పటికే కాకినాడ నగరంలోని పలు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లోని దుకాణదారులకు పన్ను నోటీసులు ఇవ్వడంతో పాటు.. మొండిబకాయిదారుల షాపులను సీజ్ చేస్తున్నారు.

కలెక్టర్లతో డిసెంబరు 30న రెవెన్యు మంత్రి ప్రాంతీయ సదస్సు

- కలెక్టరు ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రెవిన్యూ విభాగంలో ఆధ్వర్యంలో చేపడుతున్న పౌర సేవలకు చెందిన ప్రగతి పై రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ అనగని సత్య ప్రసాద్ డిసెంబరు 30 న జిల్లా కలెక్టర్‌లతో అమరావతిలో ప్రాంతీయ సదస్సు లో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శనివారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, కలక్టరేట్ పరిపాలన అధికారి ఎమ్. అలీలతో రెవిన్యూ అంశాలపై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సు లని పూర్తి స్థాయిలో విజయవంతం చెయ్యడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో ఆయా గ్రామ రెవెన్యూ సదస్సు లని నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. రెవిన్యూ శాఖ మంత్రి కలెక్టర్లతో నిర్వహిస్తున్న ప్రాంతీయ సదస్సు లో ఫ్రీహోల్డ్ / తదుపరి రిజిస్టర్ చేయబడిన ఫ్రీహోల్డ్ భూముల యొక్క పునఃపరిశీలన స్థితి, ప్రజా సమస్యల పరిష్కార విధానం) %ూ+=ూ%, నీటి పన్ను, ప్రభుత్వ లే భూముల రక్షణ, ఆక్రమణల క్రమబద్ధీకరణ, ఇంటి స్థలాల స్థితి, గ్రామసభ ఫిర్యాదుల పరిష్కార స్థితి, సర్వే రాయిపై పేర్ల తొలగింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా, రెవిన్యూ డివిజన్, మండల స్థాయి పనితీరుపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ రెవెన్యూ సదస్సులలో వొచ్చిన అర్జీలను తప్పనిసరిగా పిజిఆర్ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, మంత్రుల, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారుల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అజెండా అంశాలకు సంబంధించి నివేదికలతో క్షేత్ర స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆమేరకు సమన్వయం చేసుకోవాలనీ జిల్లా రెవిన్యూ అధికారి నీ కలెక్టరు ఆదేశించారు.

ఎక్సైజ్ దాడులలో 1200 లీ.బెల్లపు ఊట ధ్వంసం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ

కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని సూరంపాలెం గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 800 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, అలాగే పెద్దాపురం మండలంలోని చదలాడ గ్రామంలో 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, రెండు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ప్రసాదరావు, మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరుగు సేవలు విధానంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టు భర్తీ

- దరఖాస్తు చేసుకునేందుకు చివరి జనవరి 18

- మౌఖిక ఇంటర్వ్యూలు జనవరి 22 -పిడి దుర్గేష్

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ : పొరుగు సేవలు విధానంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టును భర్తీ కోసం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా, ఎ.పి.ఎం.ఐ.పి., పథక సంచాలకులు/ జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఏ దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. సదరు పోస్టు కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకము (ఎ.పి.యమ్.ఐ.పి), తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి కార్యాలయములో విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఖాళీగా వున్న మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టును పొరుగుసేవలు (అవుట్ సోర్సింగ్-ఎ.పి.సి.ఒ.యస్) ద్వారా భర్తీ చేయుటకు, బి.టెక్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నాము. కావున, ఆసక్తిగల అభ్యర్థులు వారి యొక్క దరఖాస్తుతో పాటు యస్.యస్.సి, ఇతర విద్యార్హతలు మార్కుల జాబితా మరియు "కుల దృవీకరణ" పత్రములను విధిగా జతపరచి, ఈ కార్యాలయ ఇ-మెయిల్ కు తేది 18.01.2025 సాయంత్రం 5.00 గం. లోపు పంపవలెను మరియు తేదీ 22.01.2025 ఉదయం 10.30 గం.లకు వైటిసి భవనం, రూరల్ తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన, బొమ్మూరు నందు గల ఎపిఎమ్ఐపి కార్యాలయం వద్ద జరుగు మౌఖిక పరీక్షకు అన్ని ధృవ పత్రములతో, ఒక ప్రతి నకలుతో హాజరు కావలెనని తెలియ చేశారు. ఇతర వివరములకు సెల్ నెంబరు 7995087141 ను కార్యాలయ పనీ వేళల్లో సంప్రదించాలని తెలియచేసారు.

పంపిణీ చేసిన పంచదార నాణ్యత పరిశీలన

- ఆర్డీవో రాణి సుస్మిత

పెద్దాపురం,మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం, ఎంపిడిఓ జవహర్ బాబుపై కొంతమంది వ్యక్తులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బౌతిక దాడి చేసిన ఘటనపై కాకినాడ జిల్లా ఎంపిడిఓల అసోసియేషన్ పిలుపు మేరకు పెద్దాపురం మండలం ఎంపిడిఓ డి.శ్రీలలిత మరియు కార్యాలయ సిబ్బంది శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీలలిత మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపిడిఓ జవహర్‌ను పరామర్శించి ఉద్యోగుల ఆత్మస్థైర్యంను బలోపేతం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు, కాకినాడ ఎంపిడిఓల అసోసియేషన్ తరపున ఎంపిడిఓ కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం.ఎస్.ఎన్. మూర్తి, సిబ్బంది రాజు, మహేష్, సుధాకర్, రోజా, లీల, తదితరులు పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.88,440/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.60,464/-లు, కేశఖండన ద్వారా రూ.3,880/-, తులాభారం ద్వారా రూ.100/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.17,235/- మొత్తం రూ.1,70,119/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని వేదపండితుల ఆధ్వర్యంలో పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

- ఆలమూరులో జడ్జి ప్రవీణ్ సంచలన తీర్పు

ఆలమూరు, మేజర్ న్యూస్ : తాగి వాహనాలు నడిపే వారికి ఆలమూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ గట్టి షాక్ ఇచ్చారు. తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తి కి ఆరు నెలల 15 రోజులు జైలు శిక్ష విధించి అందరినీ ఔరా అనిపించారు.ఇక వివరాల్లోకి వెళితే ఇటీవల సాధారణ తనిఖీల్లో భాగంగా ఆలమూరు ఎస్.ఐ అశోక్ వాహనాల తనిఖీ చేపట్టారు. చెముదులంక గ్రామానికి చెందిన కర్రి దేవి వర ప్రసాద్ తాగి వాహనం నడుపుతూ ఆయనకు పట్టుబడ్డారు. దీంతో శుక్రవారం ఆయన్ను ఎస్.ఐ అశోక్ అరెస్టు చేసి కోర్టు కు తరలించగా 6 నెలల 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ జడ్జి ప్రవీణ్ కుమార్ తీర్పునిచ్చారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో సుమారు గా 11 వేలు జరిమానా విధించడం, లేదా జరిమానా తో పాటు రెండు, మూడు రోజులు, ఒక్కోసారి వారం రోజులు జైలు శిక్ష విధిస్తుంటారు. ఒక్కోసారి అవసరాన్ని బట్టి నెల రోజులు వరకు జైలు శిక్ష విధించిన సందర్భాలు చూస్తుంటాం. అయితే ఈ కేసులో ఆరు నెలలకు పైబడి శిక్ష విధించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాగి వాహనం నడిపిన వ్యక్తులు తమ ప్రాణాలు తీసుకోవడమో లేక ఎదుటి వారి ప్రాణాలు హరించడమో చేస్తుంటారు. అయితే ఇలాంటి తీర్పులు వెలువడితే మాత్రం గణనీయంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తగ్గుముఖం పడతాయని, జడ్జి ప్రవీణ్ మంచి తీర్పును ఇచ్చారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్రిస్మస్ పురస్కరించుకుని నూతన వస్త్రాలు పంపిణి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలోని స్థానిక కట్టమూరు రోడ్‌లో గల కల్వరి మిరాకిల్ చర్చ్ నందు గ్రేస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ.డా.కొర్నిలియస్ (యలమంచిలి) హెచ్ఐవి సోకిన 35 మందికి క్రిస్మస్ సందర్భంగా కేక్, కేండిల్ సర్వీస్ చేసి, నూతన వస్త్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రెవ.డా.కొర్నిలియస్ మాట్లాడుతూ ఇటువంటి వారిని ఆదరించడమే నిజమైన దేవుని ప్రేమ అని ఆయన తెలిపారు. ప్రతీ నెల వీరికి కిరాణా లేదా కూరగాయలు లేదా బియ్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ పురుషోత్తమ దాస్ లంక, పాస్టర్ ప్రసాద్, పాస్టర్ జయబాబు, పాస్టర్ సమర్పణ, మేరీరాజకుమారి, వైజ్ ప్రెసిడెంట్ మల్లి, జార్జ్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ కనబరచాలి

– సీఐ కృష్ణ భగవాన్

సామర్లకోట, మేజర్ న్యూస్ : పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై దృష్టి సారించి, ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని సామర్లకోట సి.ఐ కృష్ణభగవాన్ పేర్కొన్నారు. శనివారం సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను ఆయన సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. విద్యార్థులు సెల్ ఫోన్లు,టీవీలలో వచ్చే కార్యక్రమాలకు ఆకర్షణ లేకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా భవిష్యత్తులో మీరు అనుకున్న లక్ష్యాలను చేరతారని, క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ కనబరిచి సమాజంలో గుర్తింపును సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు మీనా మాధురి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ విధానాల వల్లే విద్యుత్ చార్జీలు పెరిగాయి

– చార్జీలు పెంచిన వారే ధర్నాలు చేయడం హాస్యాస్పదం

– పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ

పిఠాపురం, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ విధానాల వల్లే విద్యుత్ చార్జీలు పెరిగాయని, బిజీ చార్జీలు పెరగడానికి కారణమైన వారే ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారని, జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారని విమర్శించారు. చట్ట విరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందని, అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మె.వా ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారని, దీని వల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేదన్నారు. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జరిగిందని, జెన్ కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయ సాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం ఉందని, నాణ్యమైన బొగ్గు తగినంత నిల్వ పెట్టుకోనందుకు విద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా... ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదని, నిర్మాణం పూర్తి అయి ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్‌లను సకాలంలో ప్రారంభించలేదని, దీన్ని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ను కొనుగోలు చేయడం వల్ల రూ. 2700 కోట్లు నష్టం వచ్చిందని వివరించారు. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చిందని, అధిక వడ్డీ రేట్ల వల్ల రూ.10,892 కోట్లు నష్టం వచ్చిందని విమర్శించారు. ఈ పాత్రికేయ సమావేశంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించిన వాడపల్లి

ఆత్రేయపురం, మేజర్న్యూస్ : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లు తున్న వాడ పల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాలనుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకు ంటున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్ర పుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం తదితర కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అన ంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన వివి ధ సాం స్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శనివారం స్వామి వారి ఆదాయం 40 లక్షలు సమకూరుంది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్‌రావు, ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రావులపాలెం నారాయణ స్కూల్ బ్రాంచ్‌లో గ్రాండ్‌గా మాస్టర్ అరేటర్ ప్రోగ్రాం

రావులపాలెం, మేజర్ న్యూస్ : అమలాపురం జోన్ పరిధిలో ఉన్న నారాయణ స్కూల్స్ బ్రాంచ్‌ల నుండి విద్యార్థిని విద్యార్థులతో స్పీకింగ్ స్కిల్స్ పెంపొందించడానికి మాస్టర్ అరేటర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం జోన్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, సాఫ్ట్ స్కిల్ హెడ్ వేద, ప్రముఖ వైద్యులు భీమారెడ్డి, రావులపాలెం సబ్ ఇన్స్పెక్టర్ జి.చంటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులపై ర్యాంకులు మార్కులు అంటూ బట్టి పట్టే విధానం కాకుండా వారిలో స్వీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇంటర్వ్యూలు అధిగమించేందుకు స్పీకింగ్ స్కిల్స్ ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా అభినందనీయమని, అమలాపురం జోన్ పరిధిలో అన్ని స్కూల్స్ విద్యార్థులను కలిపి ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నారాయణ స్కూల్స్ యాజమాన్యాన్ని, అధ్యాపకులు, సిబ్బందిని, పిల్లలను ఎంత గానో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం, కోఆర్డినేటర్స్, ఆర్ఐలు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

20 లీటర్ల నాటు సారాతో అరెస్ట్ చేసి 400 లీటర్ల

జగ్గంపేట్ల,మేజర్న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగ్గంపేట మండలంలో నాటు సారా గురించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్‌కు రాబడిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై శ్రీ రఘునందన్ రావు ఆయన సిబ్బందితో మల్లిశాల నుండి తిరుమలాయ పురం వెళ్ళు దారిలో ఒక లైవ్ నాటు సారా బట్టిని ధ్వంసం సేసి మల్లిశాలకు చెందిన నాగేశ్వరావు అను ఆసామిని 20 లీటర్ల నాటు సారాతో అరెస్ట్ చేసి 400 లీటర్ల ఎఫ్‌జె వాస్‌ను ధ్వంసం చేయడం జరిగింది.

కేసు నమోదు చేసి కోర్టులో నిందితుని ప్రొడ్యూస్ చేయగా గౌరవ పెద్దాపురం కోర్టు వారు అతనికి 14 రోజులు రిమాండ్ విధించగా అతని పెద్దాపురం సబ్ జైల్లో వశపరచడం జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాసరావు తెలిపారు

సామర్లకోట పట్టణ బీజేపీ నూతన కమిటీ ఎన్నిక సమావేశం

సామర్లకోట,మేజర్న్యూస్ : సామర్లకోట పట్టణ బీజేపీనూతన కమిటీ ఎన్నిక సమావేశం శనివారం సామర్లకోట చక్రవర్తి అపార్ట్మెంట్ వద్ద నియోజకవర్గ కన్వీనర్ కొక్కిరిగడ్డ గంగరాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముక్య అతిథిగా కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ రంబాల వెంకటేశ్వర రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష..ప్రధాన కార్యదర్సులుగా పుప్పాల గోవిందు.. కిలిమి దుర్గాప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మరో ముక్య అతిథి బీజేపీ నాయకులు గోరకపూడి చిన్నయ్య దొర బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు..అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష..ప్రధాన కార్యదర్సులను ఘనంగా సత్కరించారు.. అంతకు ముందు బీజేపీ నాయకులు చిప్పాడ రమణ.. యార్లగడ్డ అక్కిరాజుల మృతికి సంతాపంగా 2ని.లు మౌనం పాటించారు.. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుంకవిల్లి బాపిరాజు..పెన్నాడ జగన్నాధం. ఓలేటి రమేష్..త్రిమూర్తులు ఆదినారాయణరెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జూద క్రీడలకు దూరంగా ఉండాలి

– పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్

పిఠాపురం,మేజర్న్యూస్ : జూద క్రీడలకు దూరంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ కోరారు. పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ మరియు వారి సిబ్బందితో కలిసి పిఠాపురం స్థానిక మోహన్ నగర్ టిడ్కో కాలనీవాసులకు సైబర్ నేరాల పై అవగాహన, కోడిపందాలు, జూదం, బైండోవర్ కేసులు మరియు ఇతర విషయాలపై అవగాహన సమావేశం నిర్వహించారు.

జూద క్రీడల ద్వారా జరిగే నష్టాలను, వారికి వారి కుటుంబానికి ఆర్థిక పరిస్థితులు పై ఎలా ప్రభావం చూపగలదో వివరించారు. రాబోయే సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని,సంతోషంగా ఉండాలని, ఎటువంటి జూధాలకు వెళ్లివారి డబ్బులు పోగొట్టుకోకూడదని కోరారు. అవగాహన కార్యక్రమంలో ఇతర పోలీసు సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి 365బీబీ మార్గాన్ని అభివృద్ధికై క్షేత్ర స్థాయిలో ప్రాథమిక సర్వే

కొవ్వూరు, మేజర్న్యూస్ : పట్టిసీమ – కొవ్వూరు జాతీయ రహదారి 365 బీబీ మార్గాన్ని అభివృద్ధి కోసం క్షేత్ర స్థాయిలో ప్రాథమిక సర్వే చేపట్టడం జరిగిందని రెవిన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలిపారు. శనివారం సాయంత్రం పట్టిసీమ కొవ్వూరు మార్గంలో భూసేకరణ సంబంధించి ఇరిగేషన్, జాతీయ రహదారులు, రెవిన్యూ అధికారులతో కలిసి వీక్షించడం జరిగింది.ఈసందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత వివరాలు తెలియ చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇటీవల పోలవరం ప్రాజెక్టు పరిశీలన చేసిన సందర్భంలో పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి జాతీయ రహదారి మార్గాన్ని అనుసంధానం చెయ్యాలని పేర్కొనడం జరిగింది తెలిపారు. ఆమేరకు కొవ్వూరు వరకూ 4 రోడ్ల రహదారి మార్గం అందుబాటులోకి తీసుకుని రావడంపై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక అందచేయాలని కలెక్టరు ను ఆదేశించినట్లు తెలిపారు. జాతీయ రహదారులు అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు విజయవాడ నుంచి వచ్చి అనుకూలత, తదితర అంశాల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 365 బిబి జిలుగుమిల్లి జాతీయ రహదారి మార్గం కు పట్టిసీమ కొవ్వూరు మార్గాన్ని అనుసంధానం చెయ్యడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఏ ఏ ప్రాంతాలలో భూసేకరణ చెయ్యాల్సి ఉంటుంది, ప్రభుత్వ స్థలాలు, ఇరిగేషన్ పరంగా కావలసిన అనుమతులు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారులు ఈ ఈ సంజీవ రెడ్డి, ఇరిగేషన్ గోదావరీ హెడ్ వర్క్స్ ఈ ఈ ఆర్. కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి కులాల సర్వే జాబితాపై 31.12.2024 వరకు అభ్యంతరాల స్వీకరణ

– కలక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : షెడ్యూల్డ్ కులాలకు చెందిన కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు సర్వే ప్రక్రియ డిసెంబర్ 26 నుంచి చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. షెడ్యూల్డ్ కులాల కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం జరిగిందని డిసెంబర్ 31 వరకూ కులాల సర్వే వివరాల జాబితాను ప్రభుత్వం నిర్ణీత ఫార్మాట్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాబితాలో అందించిన సమాచారానికి సంబంధించి పౌరులు లేదా ఏదైనా మూడవ పక్షం ఫిర్యాదులు లేదా అభ్యంతరాలను లేవనెత్త వచ్చునని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. సంబంధిత సెక్రటేరియట్‌లోని గ్రామ రెవెన్యూ అధికారి పౌరులు లేదా ఏదైనా మూడవ పక్షం నుండి ఫిర్యాదులు లేదా అభ్యంతరాలను సేకరించి వాటిని పోర్టల్‌లో డిజిటలైజ్ చేస్తారన్నారు. ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత, గ్రామ రెవెన్యూ అధికారి లేవనెత్తిన సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తామని తెలిపారు. విచారణ సందర్భంలో కనుగొన్న వాటి ఆధారంగా, గ్రామ రెవెన్యూ అధికారి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు సిఫార్సులను సిద్ధం చేసి నివేదిక అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆమేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యొక్క సిఫార్సులను ధృవీకరిస్తారనీ , ఆ ధృవీకరణ పత్రాల ఆధారంగా అన్ని అంశాలు పరిగణించడం జరుగుతుందనీ, అవసరమైన ఆమోదాల కోసం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ధృవీకరించిన సిఫార్సులను తహశీల్దార్‌కి పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. తహశీల్దార్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మరియు ఇద్దరి నుండి రిమార్క్‌లు మరియు సిఫార్సులను సమీక్షిస్తామని కలక్టర్ తెలియ చేశారు. సమీక్షను పూర్తి చేసిన తర్వాత, తహశీల్దార్ తుది నిర్ణయాన్ని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. కులాల సర్వే నివేదికను ప్రచురించే ప్రక్రియను పూర్తి చేయడానికి క్రింది సమయ కార్యాచరణ ప్రణాళిక నిర్ణయించినట్లు తెలిపారు. సంబంధిత గ్రామ సచివాలయాలు & వార్డులలో షెడ్యూల్డ్ కులాల కుల సర్వే డేటాను 26.12.2024న ప్రచురించడం జరిగింది. వీటిపై ప్రజల నుంచి అభ్యంతరాలను 26.12.2024 నుండి 31.12.2024 వరకు అందచెయ్యవచ్చు అని పేర్కొన్నారు. స్వీకరించిన అభ్యంతరాలను ఆన్‌లైన్ చేయడం మరియు డేటా యొక్క ధృవీకరణ 26.12.2024 నుండి 06.01.2025 వరకు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ & వార్డు సచివాలయాల సంబంధిత కులాల కులాల తుది సర్వే డేటా 10.01.2025న ప్రచురించనున్నట్లు కలక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

– పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో

2000 సిసి కెమెరాల ఏర్పాటు – డిఎస్‌పి డి.శ్రీహరిరాజు

పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ సూచనలమేరకు పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, డిఎస్‌పి దంతులూరి శ్రీహరిరాజు పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో 13 పోలిస్‌స్టేషన్లు ఏరియాలలో సుమారు 2000 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రానున్న 31, జనవరి 1, సంక్రాంతికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా సిఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది స్థాయిలో ముందస్తు జాగ్రత్తలలో భాగంగా పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, తెలిపారు. ఇప్పటికే గుండాట, కోడి పందాలు వంటి జూద క్రీడలు నిర్వహించకుండా సిబ్బందికి సూచనలు చేయడంతో పాటు ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేసి, స్థానిక తహశీల్దార్ల ఎదుట హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ & డ్రైవ్‌పై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, తెలిపారు. పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆయా పోలిస్ స్టేషన్ల పరిధిలో సాంప్రదాయ క్రీడలైన ముగ్గుల పోటీలు, వాలీబాల్, కబడ్డి, వంటి క్రీడలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని డిఎస్‌పి సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ 64వ జన్మదిన వేడుకలు

పెరవలి, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు ఇండియన్ ఎయిర్ ఇండస్ట్రీస్ రవళి స్పిన్నర్స్ పరిశ్రమల అధినేత వంక రవీంద్రనాథ్ జన్మదిన వేడుకలు డిసెంబర్ 28వ తేదీ శనివారం ఘనంగా జరిగాయి. అభిమానులు తెచ్చిన కేక్ కుటుంబ సభ్యుల అభిమానుల సమక్షంలో కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపయోగ గోదావరి జిల్లాల నలుమూలల నుండి ఆయన అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రవీంద్రనాథ్ యొక్క సేవలను గుర్తుచేశారు. సేవా సద్గుణసంపన్నుడు, నిగర్వి,స్నేహశీలి, మృధుస్వభావి, అజాత శత్రువు లయన్స్ జిల్లా గవర్నర్‌గా తనదైన చెరగని ముద్ర వేసి తణుకు లయన్స్ డయాలసిస్ సెంటర్ కి ప్రధానదాతగా ఉండి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలోని కిడ్నీ బాధితులకు అండగా నిలిచిన ప్రాణదాత,గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించి ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించిన ఉద్యోగ ప్రదాత వంక రవీంద్రనాథ్ అనికొనియాడారు.ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ చైర్మన్‌గా వారి హయాంలో తనదైన పాలన ముద్ర వేసి ఇండస్ట్రియల్ క్యారిడర్స్ ఏర్పాటు చేసిన అభవృద్ధినీ గుర్తు చేసుకున్నారు. లైన్స్ ఎండి 316 ఫస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ జిల్లా సెకండ్ సెంచరీ అంబాసిడర్ అయిన వంక రవీంద్రనాథ్ పుట్టినరోజు సందర్భంగా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో రవళి స్పిన్నర్స్‌లో ఉద్యోగులు కార్మికులు కేకును కట్‌చేసి తమ అధినేత వంక రవీంద్రనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ సతీమణి రవళి స్పిన్నర్స్ జేఎండి వంక రాజకుమారి, డైరెక్టర్ వంక రఘువీర్, వంక శ్రావ్య, తణుకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దొమ్మేటి వెంకట సుధాకర్, వేదనిది బ్యాంక్ చైర్మన్ గడుగొయ్యిల వివేకానంద స్వామి, పెరవలి మండలం లైన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ సలాది ఉదయభాస్కరరావు, తణుకు ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి సుబ్బారావుతో సహా ఉభయగోదావరి జిల్లాల నలుమూలల నుండి వచ్చిన నాయకులు లైన్స్ క్లబ్ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

రాజమండ్రీ డివిజన్ పరిధిలో 226 రేషన్ డీలర్ల నియామకం ప్రక్రియ

– ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో రేషన్ కార్డులు సర్దుబాటు వలన ఏర్పాటు చేస్తున్న, ఖాళీలు ఏర్పడిన చౌకధరల దుకాణాల శాశ్వత ప్రాతిపదికన డీలర్లు నియామకం చేపట్టడం జరుగుతున్నట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ప్రస్తుతం డీలరు రాజీనామా/ మరణము వలన ఇప్పటివరకు గుర్తించిన ఖాళీలను మరియు రేషను కార్డుల సర్దుబాటు వలన క్రొత్తగా ఏర్పడిన ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించుటకు గాను ఈ కార్యాలయ నోటిఫికేషన్ డి/1753/2024, తేది.28.12.2024న జారీ చేయడం జరిగిందన్నారు. సదరు డీలర్ల ఎంపిక వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా జరుగుననీ తెలియ చేశారు. కావున ఆసక్తి గల అభ్యర్థుల నోటిఫికేషన్ లో పొందుపరచిన నిబంధనలకు లోబడి తమ దరఖాస్తులను సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయం నందు గానీ లేదా రాజమహేంద్రవరం రెవిన్యూ డివిజనల్ అధికారి (సబ్ కలక్టరు) వారి కార్యాలయం, గోదావరీ రైల్వే స్టేషను దగ్గర, రాజమహేంద్రవరం నందు గానీ నేరుగా ది.08.01.2025న సాయంత్రం గం.5.00ల లోపు అందచేయవలెను. నోటిఫికేషన్ వివరములు అని మరియు దరఖాస్తు కావలసిన వారు సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయములో కానీ లేదా సబ్ కలక్టరు వారి కార్యాలయం, రాజమహేంద్రవరం వారి కార్యాలయములో కానీ, కార్యాలయపు పని వేళలలో పొందవచ్చుననీ తెలియ చేశారు. మండలాలు వారీగా రేషన్ షాపుల వివరాలు నోటీసు బోర్డ్‌లో ప్రదేశించినట్లు ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తెలిపారు.

బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా తోరాటి వెంకన్న

గండేపల్లి,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ గండేపల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా తోరాటి వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఎన్నికల పరిశీలకుడు పైడా భవానీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, జగ్గంపేట అసెంబ్లీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ, ఏఆర్వో కామినేని జయశ్రీ, ఆర్ఓబి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు.బీజేపీ సంస్థ గత ఎన్నికలలో తోరాటి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గండేపల్లి మండల కూటమి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కోన సురేష్,బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.